ఇంజినీరింగ్ కళాశాలకు పక్కా భవనం

- బయ్యారం రోడ్డులో 25 ఎకరాలు కేటాయింపు
- ఫిబ్రవరిలో పరిశీలించి ఓకే చేసిన త్రిసభ్య కమిటీ
- త్వరలో మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన
- ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికారులు
- ప్రస్తుతం పాత కలెక్టరేట్ భవనంలో కొనసాగుతున్న కళాశాల

ఇంజినీరింగ్ కళాశాల స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ బలరాం నాయక్, అధికారులు

మహబూబాబాద్, సెప్టెంబర్ 30 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జిల్లాకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. ఈ ఏడాది జనవరి 12న జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ సమూదాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో జిల్లాకు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ ఈ ఏడాది నుంచి ఇంజినీరింగ్ తరగతులు ప్రారంభించారు. పాత కలెక్టరేట్ భవనంలో తాత్కాలికంగా కళాశాలను ఏర్పాటు చేశారు. అయితే శాశ్వత భవన నిర్మాణం కోసం జిల్లా కేంద్రంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 3న హైదరాబాద్ నుంచి వచ్చిన త్రిసభ్య కమిటీ బృందం జిల్లాలో పర్యటించి, పలు చోట్ల ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. మహబూబాబాద్ నుంచి బయ్యారం వెళ్లే రోడ్డులో ఆర్తి గార్డెన్ సమీపంలో ఉన్న స్థలాన్ని, రామచంద్రాపురంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం సముదాయాల సమీపంలో మరో స్థలాన్ని, మున్నేరు వాగు వద్ద మరో స్థలాన్ని జేఎన్‌టీయూ నుంచి వచ్చిన అధికారుల బృందం పరిశీలించింది. జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఎక్కడ నిర్మిస్తే బాగుంటుందనే అంశంతో పాటు మౌలిక వసతులు, జాతీయ రహదారి ఉండేవిధంగా చూశారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరాంవెంకటేశ్ బృందం ఫైనల్‌గా ఆర్తి గార్డెన్ సమీపంలో స్థలాన్ని ఓకే చేశారు. ఈ స్థలాన్ని హైదరాబాద్, జిల్లా అధికారులు సైతం గుర్తించారు. సుమారుగా 25 ఎకరాల భూమిని ఇంజినీరింగ్ కళాశాలకు కేటాయించారు. నెలలోనే కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. త్వరలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ఇంజినీరింగ్ కళాశాల భవన నిర్మాణానికి సంబంధించిన పనులకు శంకుస్థాపనతో పాటు మెడికల్ కళాశాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.

25 ఎకరాల స్థలం కేటాయింపు

గతంలో హైదరాబాద్ నుంచి వచ్చిన త్రిసభ్య కమిటీ బృందంతో పాటు జిల్లా రెవెన్యూ అధికారులు మహబూబాబాద్‌లోని వివిధ స్థలాలను పరిశీలించారు. బయ్యారం రోడ్‌లోని సర్వే నంబర్ 287లో 25 ఎకరాల స్థలాన్ని అధికారులు ఇంజినీరింగ్ కళాశాల కోసం కేటాయించారు. మహబూబాబాద్ నుంచి వయా బయ్యారం మీదుగా ఇల్లందు, కొత్తగూడెం వెళ్లే ఈ రోడ్డును ఇప్పటికే జాతీయ రహదారిగా ఎన్‌హెచ్-930పీగా నామకరణం చేశారు. ఇక్కడ నిర్మిస్తే బాగుంటుందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. గతంలో మూడుచోట్ల స్థలాలను అన్వేషించిన అధికారులు ఆర్టీవో కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ స్థలమైతే అన్నింటికీ బాగుంటుందనే అభిప్రాయానికి వచ్చారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల నిర్మాణం కోసం ఇప్పటికే 25 ఎకరాల భూమిని అధికారులు కేటాయించారు. త్వరలోనే ఇక్కడ పనులు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కళాశాల స్థలాన్ని మాకు అప్పగించారు

జిల్లాలో కొత్తగా ప్రారంభించనున్న జేఎన్‌టీయూహెచ్ యూనీఈ ఇంజినీరింగ్ కళాశాలకు పట్టణంలోని సర్వేనంబర్ 287లో 25 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్, జేఎన్టీయూ ఇంజినీరింగ్ భాగం అధిపతి ప్రొఫెసర్ వెంకటేశ్వర్‌రెడ్డికి మానుకోట తహసీల్దార్ ఇమ్మానియేల్ భూమి పత్రాలు అందజేశారు. త్వరలోనే అధికారికంగా శంకుస్థాపన చేస్తారు. నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి.

– బలరాం నాయక్, ప్రిన్సిపాల్, ఇంజినీరింగ్ కళాశాల

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు
- పోలీస్‌స్టేషన్‌లో రికార్డుల పరిశీలన

మొక్క నాటుతున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు

నర్సింహులపేట, సెప్టెంబర్ 30: రాబోయేది ఎన్నికల సమయమని, ప్రతి పోలీసు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు డీఎస్పీ జీ వెంకటేశ్వరబాబు అన్నారు. సాధారణ తనఖీల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ రికార్డులను పరిశీలించి, నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటి అనంతరం మాట్లాడారు. రాబోయే ఏడాది మొత్తం ఎన్నికలే జరుగుతాయని, శాంతిభద్రతల విషయంలో పోలీసులు సమయస్ఫూర్తిగా, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నల్లబెల్లం, గంజాయి, పటిక వంటి నిషేధిత వ్యాపారాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ క్రైంలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తొర్రూరు సీఐ సత్యనారాయణ, ఎస్సై సతీశ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

ఫిర్యాదు పత్రాలతో సర్పంచ్ మాధవి, పాలకవర్గ సభ్యులు

బయ్యారం, సెప్టెంబర్ 30: మండలంలోని నారాయణపురం పంచాయతీలో సెక్రటరీ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ శనివారం సర్పంచ్ కుర్సం మాధవి, ఉప సర్పంచ్ కొమురయ్య ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు ఎంపీడీవో సత్యనారాయణరెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పంచాయతీకి చెందిన 15వ ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్, ఇంటి పన్నులకు సంబంధించిన నిధులతోపాటు పంచాయతీలోని అనేక పనుల కోసం చేసిన ఖర్చుల్లో అవకతవకలకు పాడ్పడ్డాడని పేర్కొన్నారు. అంతేకాకుండా ఆరు నెలలుగా పంచాయతీకి చెందిన ట్రాక్టర్ చెత్త సేకరించడం లేదని, నిధులు డ్రా చేస్తున్నారని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పంచాయతీ అభివృద్ధి కుంటు పడుతున్నదని తెలిపారు. అవకతవకలపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్‌కు సైతం ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. పాలకవర్గ సభ్యులు బాలయ్య, మంగయ్య, యశోద పాల్గొన్నారు.

జూనియర్ మెడికోలపై సీనియర్ల జులుం

ఏడుగురిని హాస్టల్ నుంచి సస్పెండ్ చేసిన ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు

మహబూబాబాద్, సెప్టెంబర్ 30: సర్ అనాలి.. నమస్తే చెప్పాలని జూనియర్ మెడికోలపై సీనియర్లు జులుం ప్రదర్శించారు. ఈ ఘటన మహబూబాబాద్ మెడికల్ కాలేజీలో జరుగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 21న మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతి గదిలోకి వెళ్లి ఆరుగురు (రెండో సంవత్సరం చదువుతున్న) సీనియర్లు 'మేము సీనియర్లం మమ్మల్ని సార్ అని పిలవాలి. గుడ్‌మార్నింగ్, గుడ్ ఆఫ్టర్‌నూన్, గుడ్ ఈవ్‌నింగ్' చెప్పాలని హుకుం జారీ చేశారు. దీంతో జూనియర్లు విషయాన్ని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. విషయం వైరల్ కావడంతో స్పందించిన ప్రిన్సిపాల్ సంబంధిత ఏడుగురు సీనియర్ మెడికోలను హాస్టల్ నుంచి సస్పెండ్ చేసినట్లు పోలీసులు వివరించారు. కాగా, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మళ్లీ ఇలాంటి చర్యలకు సీనియర్లు వెళ్లకుండా కట్టడి చేసేదిశగా చర్యలు ఉంటాయని అధికారులు పేర్కొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్

నెల్లికుదురు, సెప్టెంబర్ 30: నిబంధనలకు విరుద్ధంగా ఆకేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. ఎస్సై కే క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆకేరువాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న 5 ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామని, వాటిని తహసీల్దార్‌కు అప్పగించనున్నట్లు తెలిపారు. అనుమతి పత్రాలు లేకుండా ఆకేరువాగు నుంచి ఇసుకను తరలిస్తే కఠినమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సైనసైటిస్ సతాయిస్తుందా..

★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214. NTW-00

WANTED

★Hotel Thousand Pillars లో పని చేయుటకు House Keeping, Supervisor, Front Office Executives, సౌత్ ఇండియన్ డిపార్ట్‌మెంట్‌లో టిఫిన్స్ తయారు చేయుటకు అనుభవం కల్గిన వారు వెంటనే సంప్రదించండి, బాలసముద్రం, హన్మకొండ. సెల్: 9908606941, 9182056622. NTW-27269

★ICICI, HDFC, AXIS, INDUSLND బ్యాంక్స్ క్రెడిట్ కార్డ్స్ సేలింగ్ కోసం ఎక్స్‌పీరియన్స్ & ఫ్రెషర్స్ లేడి టెలికాలర్స్ కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్, జాబ్ లోకేషన్-హన్మకొండ. సెల్: 8886188690. NTW-5678

★Wanted Required office boy for an Educational Consultant at Hanumakonda immediate joining Age limit below 35 years. Contact: 7396988311, 7330831311. NTW-00

★Wanted Salesman/ Helpers for Medical Store, Age : 25 to 30, Location: Hanamkonda Chowrasta, Attractive Salary, Cont: 8008682125. NTW-00

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899. NT-310339

WANTED REPORTERS

★Wanted Reporters in Each Mandal all the Districts (Minimum 3 Months Experience Required), immediate appointment @ SWATHI NEWS, Secunderabad. Ph: 7997733373 NT-318380

కిరాయికి ఇవ్వబడును

ఇం.నెం. 5-11-1122, హనుమాన్ నగర్ కాలనీ ఆర్చ్ దగ్గరలో ముచ్చర్ల నాగారం చౌరస్తాకు దగ్గరలో హనుమకొండ ఇండిపెండెంట్ ఇల్లు 4 గదులు - ఒక హాలు - కార్ పార్కింగ్, చిన్న ఆఫీసులకు, గోడౌన్లకు, ఒకే కుటుంబానికి అనుకూలం. Ph: 9000302243

SHUTTERS FOR RENT

★నిర్మల మాల్ నందు 12, 13 నెంబర్లు కలిగిన రెండు షటర్లు పొడుగు-20, వెడల్పు-24 గా ఉన్నవి. కిరాయికి ఇవ్వబడును. సంప్రదించండి K.Naveen, 6304966225, 9912819164. NTW-00

PLOT FOR SALE

★మేడ్చల్ కల్లకల్, కండ్లకోయ IT పార్క్ దగ్గర 28 ఎ. HMDA/ RERA అప్రూవ్డ్, గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 183- 300 చ||గ||ల ప్లాట్స్, గ|| 19,999/- బ్యాంక్ లోన్. ఫోన్: 7799881102 / 03. NT-1932

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-315008

BUSINESS OFFER

★స్వీట్స్ & డ్రైఫ్రూట్స్ డైలీ వ్యాపారం కొరకు 1లక్ష నుండి 5 లక్షల వరకు పెట్టుబడి పెట్టేవారు. సంప్ర : నెలకు 10 వేల నుండి 50వేల వరకు నికర ఆదాయం, పెట్టుబడికి 1 Year లీగల్ అగ్రిమెంట్, జనగాం & HNK, Cell : 8143909459 KMM-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565